నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- కర్ణాటక ప్రజలను మోసం చేసి గెలిచిన్రు
- ఒక్క హామీ అమలు చేయక గోసపెడుతున్నరు
- ఆ పార్టీ వస్తే రాష్ట్రం 50 ఏండ్లు వెనక్కి పోతది
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెగడపల్లి, వెల్గటూర్ మండలాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

..వివరాలు 12లో

## కష్టాల కాంగ్రెస్ కావాలా.. సంక్షేమ బీఆర్ఎస్ కావాలా..?




బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ధర్మపురి అభ్యర్థి కొప్పుల



### మోటర్లకు మీటర్లు పెడుతరు.. ఉచిత కరెంట్ లేకుండా చేస్తరు

కాంగ్రెస్ కాలంలో ఎవుసం అంటే ఏడుపొచ్చేది. నాకు ఐదెకరాలే ఉంది గానీ, అరిగోస పడ్డ. అప్పుడు నీళ్లు లేకుండె. కరంటు లేకుండె. మస్తు తిప్పలు పడ్డం. పంటలు ఎండిపోతంటే కండ్ల నీళ్లు పెట్టుకున్నం. ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వక రాత్రుల్లు బాయిల కాడనే జాగారం చేసినం. ఎర్రబుగ్గ ఎప్పుడెలుగుతదా..? అని సూసెటోల్లం. అప్పుడంత గోస వెట్టి, ఇపుడు ఏదో చేస్తమని కాంగ్రెసోళ్లు వస్తున్నరు. వాళ్లు అచ్చేది లేదు.. సచ్చేది లేదు. ఆనాడు ఏండ్లకొద్ది పాలించి ఏం చేసిండ్లో మాకు తెల్వదా..? ఇప్పుడేం చేత్తరో మాకు తెల్వదా..? అట్టిగ ఆగం పట్టించుడు తప్పితే. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. బీజేపీ, కాంగ్రెస్ రైతులపై కుట్రలు చేస్తున్నయని ముందు నుంచి సీఎం కేసీఆర్ చెబుతనే ఉన్నడు. మాకిప్పుడే అర్థమైంది. కాంగ్రెస్, బీజేపీని ఇంక నమ్ముతమా..? తప్పిదారి ఓటేత్తే కచ్చితంగా మోటర్లకు మీటర్లు పెట్టి ఉచిత కరెంట్ లేకుండా చేస్తరు. అట్లయితే ఇక ఎవుసం పోయినట్టే. రైతుల కథ మళ్లీ మొదటికి అచ్చినట్టే. అందుకే రైతులందరూ అప్రమత్తంగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు.

- కొలగాని అంజయ్య, రైతు, జగిత్యాల మండలం చల్‌గల్



# ధరణి పోతే అరిగోసే

పాత వ్యవస్థతో పరేషానే

- మళ్లీ పైరవీలు, లంచాలు
- భూములకు భద్రత ఉండదు
- యజమానులు, కౌలుదారులకు గొడవలే
- కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమంటున్న అన్నదాతలు
- ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక

మధ్యపేజీలో..

'కాంగ్రెస్ ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని మ్యానిఫెస్టోలో పెట్టింది. అదే జరిగితే పాత కథే పునరావృతమైతది. మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా రాజ్యమేలుతది. భూములకు భద్రత ఉండదు. పైసలు ఇవ్వనిదే ఏ ఫైలూ ముందుకు కదలదు. లంచమిస్తే భూ రికార్డులు మారుతయ్. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలైతయ్' అని జిల్లా అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి రాక ముందే కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై మండిపడుతున్నారు. ధరణి పోతే అరిగోస తప్పదని, నాడు పట్వారీ, వీఆర్వో వ్యవస్థలతో ఆగమైన రోజులను గుర్తు చేస్తున్నారు. ధరణిని కాంగ్రెస్ రద్దు చేయడం కాదు.. తామే వారిని రద్దు చేస్తామని తేల్చి చెబుతున్నారు.

- జగిత్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

# కాంగ్రెస్ పాలనే దరిద్రం

## నమ్మితే మళ్లీ పాత రోజులే

- అది ఎప్పడిస్తరో తెల్వదు
- 10 హెచ్‌పీ మోటర్లతో బతుకులు ఆగమే
- మోటర్లకు మీటర్లు పెడుతరు.. నిండా ముంచుతరు
- ఈ ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడుతం
- కరెంటిచ్చిన సీఎం కేసీఆర్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

### 24గంటలు కరెంట్ తీసేస్తరు.. మూడు గంటలే ఇస్తరు

'కాంగ్రెస్ పాలనే దరిద్రం. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా చేసిందేమీ లేదు. నాడు అన్నదాతను గోస పెట్టింది. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు అప్పుల బాధతో సచ్చిపోయినా పట్టించుకోలె. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతూ వస్తున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఝూటా మాటలతో పరేషాన్ చేస్తున్నది. అన్నదాతలపై కుట్రలు చేస్తున్నది. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తదట. అట్లయితే మళ్లీ పాతరోజులే వస్తయి. మా బతుకులు ఆగమైతయి' అని జిల్లా రైతులు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ మోటర్లకు మీటర్లు పెట్టే కుట్రలు చేస్తున్నదని, నమ్మితే రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మరో సారి గెలిపించుకుంటామని చెబుతున్నారు.

- జగిత్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

..వివరాలు 12లో



### మీరు వచ్చేది లేదు.. సచ్చేది లేదు?

ధరణి వల్ల భూ రికార్డులకు భద్రత, రైతులకు భరోసా కలిగింది. కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తమని, బంగాళాఖాతంలో వేస్తమని అంటున్నరు. మళ్లీ పాత రెవెన్యూ విధానం అమలు చేస్తామని అంటున్నారు. వాళ్లకు ఎంత ధైర్యం. మా తెరువు రాకుండి. మీ పాలన ఎట్ల ఉంటదో ఇంతకుముందు మేం చూడలేదా..? ఎందుకీ పిచ్చిమాటలు. పైసా లంచం ఇవ్వకుండా, జాప్యం లేకుండా ధరణితో భూముల రిజిస్ట్రేషన్, భూ యజమానుల బదలాయింపు, విరాసత్, మ్యుటేషన్ వంటివి ఎంతో సులువుగా అయితున్నయి. భూములకు భద్రత వచ్చింది. సర్వే నంబర్ల సాయంతో ఇప్పుడు మా భూములను మొబైల్లోనే చూసుకుంటున్నం. మీ పాలనలో ఎన్ని కష్టాలు పడ్డమో ఇంకా మర్చిపోలేదు. ఊళ్లల్ల రోజూ పంచాయితీలు అయితయి. భూములకు భద్రత ఉండదు. వ్యవసాయ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కోసం అరిగోసపడాలి. ఏండ్లకు ఏండ్లు ఆఫీసుల చుట్టూ తిరగాలి. భూములకు గ్యారెంటీ అస్సలే ఉండదు. ఆ బాధలు మాకు అవసరం లేదు. మీ ఆటలు ఇక్కడ సాగవు. మీరు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. పక్క రాష్ట్రానికి పోయి చూసుకోండి.

- ఇట్టెడి భూమారెడ్డి, రైతు, బండలింగాపూర్ (మెట్‌పల్లి)

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



జగిత్యాల జిల్లా కేంద్రంలో అంగడి బజార్‌లో ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్

- కాంగ్రెస్, బీజేపీలతో అయ్యేది లేదు పోయేది లేదు
- వారి పాలన మనకు కొత్తనా..?
- నన్ను ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో ప్రచారం

## మీ వెంటే ఉంటా.. తోడై నిలుస్తా

- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల
- తొమ్మిది గ్రామాల్లో విస్తృత ప్రచారం



సంగెం-శ్రీరాంపూర్ మధ్య నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

..వివరాలు 12లో